**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 12-10-2017.**

# <u>అనుమతులు లేకుండా దీపావళి మందుగుండు సామాగ్రి నిలువ చేసిన దిగుమతి చేసుకున్నా మరియు విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు</u>

దీపావళి పండుగ సందర్భంగా విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో బాణాసంచా సామాగ్రిని విక్రయించే వారు ఎవరైనా తప్పనిసరిగా ముందస్తు అనుమతి పొందాలి. ఏ విధమైన అనుమతులు లేకుండా అక్రమంగా దీపావళి మందుగుండు సామాగ్రి నిలువ చేసినా, దిగుమతి చేసుకున్న వ్యక్తులపై మరియు అనధికారికంగా విక్రయాలు జరిపే హోల్‌సేల్ మరియు రిటైల్ వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాము. ఇటువంటి అక్రమ నిల్వల వలన, భద్రతా ప్రమాణాలు తీసుకోకపోవడం వలన భారీ అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది.

అలాగే అనుమతులు పొందిన వ్యక్తులు ఏ విధమైన అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన ముందస్తు భద్రతా చర్యలు, జాగ్రత్తలు పాటించి సురక్షితమైన ప్రదేశాలు/ గోదాముల్లో అనగా నివాసాలకు దూరంగా మాత్రమే మందుగుండు సామాగ్రి నిలువ చేసుకోవాలి. విక్రయదారులు నిర్ధేశించిన బహిరంగా ప్రదేశాల్లో మినహా షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు, జనసమర్ధం ఉన్న రద్ధీ ప్రదేశాలు, నివాస గృహాలకు సమీపంలో మరియు రోడ్లమీద తోపుడు బండ్లపై బాణాసంచా సామాగ్రి విక్రయించరాదు.

ఎవరైనా వ్యక్తులు లైసెన్సు లేకుండా మందుగుండు సామగ్రి తయారు చేసినా, నిల్వ చేసినా, దిగుమతి చేసుకున్నా లేదా విక్రయాలు జరిపినా పోలీసు వారికి సత్వరమే డయల్ 100కు గానీ, సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు గాని సమాచారం అందించి సహకరించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

--xx--